# ౮

# మిక్సైడ్

"గమ్‌సెడ్ పూర్" అనే ఒక పట్నం, కొండ మీది వూటీ లాగు, ఒక ఎత్తైన దిబ్బమీద నిర్మింపబడ్డది. అది ఇంటర్నేషనల్ సెంటరు జినీవాకంటె ఎక్కువ చోచా. ఏమూఅంటే జనీవా నుంచి కనవచ్చే చిత్రాల్లో ప్రతివ్యక్తికీ ఏదో ఒక రకంజాతి దిరీసు వుంటుంది. ఈ గమ్‌షెడ్‌పూరులో అలాకాదు. వేషం తన శరీరానికి ఎలాఅనుకూలంగా వుంటే అలా వేసుకోనడమే విధాయకం అన్నట్టు వేసేస్తారు. లావుపాటి మహోలంబోదరుడు గూడకట్టు కట్టి, ఆ గూడకట్టు దిగజారిపోకుండా తన మొలకు అమరే పటకా బజారులో ఎక్కడా లేకపోతే, ఆడాళ్లెట్టుకునే బ్రూచ్‌సూది, అట్టేవాళ్ళు పోకముడి వేసికొనే ఆ ప్రాంతాన్ని తన మొలగుడ్డకు గుచ్చుకుని, అదియింకా దిగజారిపోతూందేమోనని మొలకట్టుకు లగాంగా పంట్లాం తాళ్లలాంటివి, భోరను బుజాన్ని వీపునా కనబడేటట్టు, ముందునుంచి వెనక్కి కరిపించుకుని, అంతే—ఆలాగే—పయిమీద కండువాఅన్నా లేకుండా నడిచిపోతూవుంటాడు. ఎంత అవకతవక అడ్డదిడ్డపు విదేశీ ఫాషను మిళావులన్నా మగాళ్లు వేస్తారుగాని, పాపం, ఆడవాళ్ళు ఆదేంచేతనోగాని చీర జాకెట్టు ఇత్యాదుల్ని

మానరు. కాని వాళ్లు మాటల్లోను, ఆటల్లోను, పాటల్లోను, అంత పట్టశక్యంగాని ముందంజే వేశేరు. నేలమీదే బిలియర్డ్సు ఆడేస్తూ వుంటారు ఆ గమ్మెడ్పూరులో యువతీమణులు. చేత్తో ఫుట్ బాల్, ముక్కుతో కారెమ్సు ఆడేస్తారు ఎంచేతా అంటే ఆ పట్నంయొక్క ముఖ్యలక్షణాల్లో ముఖ్యలక్షణం ఇది. ఏ ఆటన్నానసరే దానికో దేశకాలపాత్రవిధివిధానా లేమిటి, ఏలాపడితే ఆలా ఆడవచ్చునని, ఏ వేషమన్నానసరే దానికోజాతి నీతి హేతువాద విలాస ధీధితి యేమిటి, ఏలాపడితే ఆలా ఎందుకు వెయ్యకూడదు ? అని.

"గమ్మెడ్పూరు"కు అరవైఅరు మైళ్లలో "నిమ్మనీడ తరంగం" అనే ఒక సముద్రతీర విశాల పురముంది. సిమ్లా కంటె చల్లగావుండే అమ్లవృక్షాల్ని కొట్టివేసి, ఆ పట్నంఅంతా నిమ్మచెట్లు పాతించి, మఱింత చలవగావించి, ఆ నిమ్మచెట్ల మొదళ్ళకు సముద్రపు కెరటాలు తగిలేటట్టు చేయడంవల్ల దానికాపేరు వచ్చింది, అంటారు. "నిమ్మకు నీరోసినట్టు" అనే సామెత అక్కడే అన్నట్టు, సముద్ర కెరటంకూడా అణగి మణగి ఆ చెట్లమొదట నిశ్శబ్దంగావుండి మనశ్శాంతి కలగ జేస్తుంది. ఆలా ప్రకృతినన్నా నిశ్శబ్దం గావించేవారు గాని, నిమ్మనీడ తరంగపుప్రజలు, తమ పట్నంపక్కనుంచి పోతూ వుండే రైళ్లరొద ఆపుకోలేకపోయినారు. అందులోకీ గమ్మెడ్ పూరు, నిమ్మనీడతరంగము, ఈ రెండువూళ్ళూ మెయిన్

లైనుమీదవుండీ, ఒకదానినుండి ఒకదానికి కోచెస్సు, షట్టిల్సు, అటుగడుక్కీ నడుస్తూ వుంటాయేమో మరీ అసహ్యాప్రశ్నని.

నిమ్మనీడతరంగం అన్ననగరంలో రంగనాథం అనే ఒక గొప్ప టెన్నిసు ఆటగాడు వున్నాడు. అతణ్ణి గ[illegible]ప్రాంతంలో ఆడవాళ్ళంతా "స్వీట్ రంగనాథం" అనికూడా పిలుస్తారు. ఎందుచేతా అంటే ఆవూళ్ళో ఆడవాళ్ళకు టెన్నిసుఅంటే బహూప్రీతి మహాప్రీతి. ఆపిలిచేటప్పుడు వాళ్ళహృదయాలకు వాళ్ళ చేతుల్లోని జాటీగళ్ళు హత్తుకొని మరీ పిలుస్తూవుంటారు. తఱుచు చాలామంది ఇతగాణ్ణి పార్టనర్‌గా చేసుకొని పెద్దపెద్ద తుదిగిన్నెలు కొట్టేఅవకాశా లుండడంచేత "స్వీట్ రంగనాథం" అనేపిలుపు మరీ పరిపాటి అయిపోయింది.

నిమ్మనీడతరంగంలో అసలు టెన్నిసుకోర్టే లేదు. అక్కడుందఱూ మగవాళ్ళు ఆ చెట్లనీడపట్టున సాచుక్కూర్చుని అన్ని రకాల అల్లఱి చిల్లఱి పొల్లుకబుర్లూ చెప్పుకుంటూ వుంటారు. ఆడవాళ్ళు అరుగులమీదా అక్కడా కూర్చుని అయిపోయిన అవుపోసనాలనుగురించి, రాబోయేవాటినిగురించి, కొత్తగా వూళ్ళోకి వచ్చిన సారెలనుగురించి, లొడలొడగా అనుకొంటూ వుంటారు.

మనరంగనాథం నిమ్మనీడతరంగమువాడైనా, ఈ కబుర్లూ కాలక్షేపాలు కాకుండా టెన్నిసుఆట ఆతగాడికి ఏలా అబ్బింది అంటే అది సమస్యే! దానికి చెప్పేది వేఱే ఏమీ లేదు. అతను

అసలు గమ్‌పెడ్‌పూరువాడు అయియుండి నిమ్మనీడతరంగాని కిల్లడికపు టల్లుడుగావచ్చి, భార్యానుమట్టుకు ఇక్కడ తనకు ఇంట్లో పార్టనర్ గా వుంచుకొన్నవాడై, మఱి తక్కిన అన్ని యితర వ్యవహారాలకు గమ్‌పెడ్‌పూరులో ఆడవాళ్లనే తనకు పార్టనర్సుగా చేసికొని కాలంబుచ్చుతూండేవాడు అతనికి గమ్‌పెడ్‌పూరులో ఒక ఫాన్సీషాపు వుంది. దానిలో తనకో స్త్రీరత్నం పార్టనర్. అతని ప్రతిపాదనం మఱేమీ లేదు. వేతే వేతే ప్రతిదానికీ మిక్సెడ్, మిక్సెడ్ అని వివరించడమెందుకు ? ప్రపంచమంతా మిక్సెడ్, రోడ్లన్నీ మిక్సెడ్, దానికో పెద్ద ఆశ్చర్యం పోనవసరము లేదని అతని ప్రతిపాదనం.

రంగనాథం భార్యపేరు కురంగినయన. ఆవిడ నిమ్మనీడ తరంగంలో పుట్టిపెరిగిన ఆడపిల్లల్లో అతి సుకుమారిన్నీ, సునిసి తపు బుద్ధిగలదిన్నీ ; భర్తనేమీ కొంచి ప్రశ్నించకుండా పెయ్యి కళ్ళా కాపాడుకుంటున్నానని ఆమె యిది.

రంగనాథం ఉదయం పదిగంటలకు మెయిలుకు యిట్లేతన తాకొట్టుచ్చుకు భార్యతో చెప్పకుండా వెళ్ళిపోయినాడు.

కాని ఆక్రితంరోజున వూరూరా పత్రికల్లోను కరపత్రాల మూలంగానూ ఫలానిరోజునఫలానిఫలాని వారికి సాయంకాలము మిక్సెడ్‌డబుల్సు అని బ్రహ్మాండంగా పంచిపెట్టివేశారు, ఫలాని గమ్‌పెడ్‌పూరులో ఫలానిచోటని ; ఆ కరపత్రాలు ఊరూర మూలమూలలకు వెళ్ళిపోయి, కురంగినయన చేతిలో ఎగిరిపడ్డట్టు

ఒకటి వచ్చిపడింది. ఆవిడ చేతిలోకి అలాంటి కాగితం రావడం అదే మొదటిసారి, అసలే ఆవలిస్తే పేగులు లెక్కట్టేమనిషి కాబట్టి మగడు అల్లా రాకెట్టుచ్చుకు వెళ్ళినవెంటనే తాను రైల్వే గైడుతీసి చూచి 12 గంటల కో మిక్స్‌డ్ ట్రయిను మధ్యాహ్నం నిమ్మకాయలతోటనుంచి గమ్మెక్కుపూరు పోయేది వుండడం తెలుసుకుంది. వెంటనే తాను ఆ మిక్స్‌డ్ ట్రయినుకు టిక్కెట్టు కొనుక్కొని గమ్మెక్కుపూరు సరిగా నాలుగ్గంటలకు సాయంత్రం వెళ్ళింది.

అక్కడ కురంగినయన ప్రేక్షకుల్లో కూర్చునిచూస్తూవుంది. పచ్చజండా ఒకటి తన భర్త తనభర్త పార్టనర్ స్త్రీ ఆడుతూ వున్నవైపు గాలికాడుతూవుంది. రెండోవైపు ఏజండా లేదు. చివరకంటా చాలాబాగా ఆడి తనభర్తజట్టు నెగ్గడం హర్షపులకిత నేత్రాల్తో కురంగినయన చూచి తానుకూడా అందరితో పాటు కరతాళధ్వనులు గావించింది.

రంగనాథం ఆటఅయి ఓడిపోయిన ఎదరజట్టులోని మగవానితోను స్త్రీతోను కరస్పర్శాదులు చేసినపిమ్మట ప్రేక్షకులకేసి రావడంలో కనుక్కొన్నాడు తనభార్యా కురంగినయనను.

అప్పుడు దంపతులిద్దఱకీ ఇలా సంభాషణ జరిగింది.

రంగనాథం :- నీవిక్కడకు ఎందుకు వచ్చావు ?

కురంగినయన :- మీ మిక్సెడ్డు డబుల్సు చూడ్డానికి.

రంగనాథం :- ఏలా వచ్చావు !


కురంగినయన :- 12గంటల మిక్సెడ్డు ట్రయినుమీంద.

రంగనాథం : ఏలావుందంటావు మాఆట ?

కురంగినయన :- ఓ ! ఫుల్ ఆఫ్ మిక్సెడ్ ఫీలింగ్సు !

రంగనాథం :- (పెద్దనవ్వు నవ్వి) you mean your feelings in seeimg (చూడ్డంలో నీ అనుభవమున్నూ) my feelings in playing (ఆడ్డంలో నా అనుభవమున్నూ) నా ?

అంతట్లోకి నిమ్మనీడ తరంగానికిపోయే బండికి సిగ్నల్ వాలింది.



| రచన | స్ఫురణ | తొలిప్రకటనము |
|---|---|---|
| 2-8-1985 | రాజమండ్రి | "వినోదిని"లో |